ప్రశ్న రావచ్చు దానికి సమాధానం - ఆ భావం వచ్చేలాగా కూడా జీవి తన Package కి చెప్పుకోవచ్చు కాని యజమాని ఇచ్చిన 5 Points జీవికి పూర్తి స్థాయిలో అర్ధమైతేనే విన్నపంలో భావం సరిగా వ్యక్తమవుతుంది లేదంటే Package కి తప్పుడు సంకేతాలు అందే ప్రమాదం వుంది. అందుచే మనకు యజమాని చిత్తం పూర్తిగా అవగతం అయ్యేవరకు ఈ మాటలతోనే Package కి చెప్పుకుందాం. యజమాని అర్థమయ్యే కొద్దీ మాటలు మారినా భావం మారదు కాబట్టి అప్పుడు ప్రమాదం వుండదు.

అర్ధ రహితంగా ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని విన్నపాలు చేసినా జీవికి నిజ ప్రయోజనం జరగదు. అందుకని జీవి అర్ధవంతమైన విన్నపాలను తన Package కి, యజమానికి చేసుకున్నప్పుడే పూర్తిగా ఖాళీ ఏర్పడి నిలిచి ఆ ఖాళీ యజమాని చిత్త ప్రకారం వినియోగపడి జీవి లాభపడుతుంది.

జీవిని జీవలక్షణాల బారి నుండీ కాపాడుతూ ఏర్పడిన ఖాళీని కాపాడుతూ ఎదురయ్యే ప్రమాదాలను తప్పించుకునే ఉపాయాలు చెప్తూ జీవిని పూర్తి స్థాయిలో రక్షిస్తున్న యజమానికి జీవి ఎన్ని నమస్కారాలు చేసినా ఎంత కృతజ్ఞతలు చెప్పుకున్నా తక్కువే కదా! జీవిని అంతగా ప్రేమిస్తున్న యజమాని యొక్క ప్రేమను చూస్తూ సాక్షిలా వుండిపోవటం తప్ప మనమేమి చేయగలం!

---

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ జై !

**గిరిధర్ వాణి ఆనందనందనం**

**1st జనవరి 2010**

**నూతన సంవత్సర వేడుకల సందర్భంగా**

# ప్రసాదము

**– జీవికి సరైన ఆహారము**

అఖండ పరిపూర్ణుడిని యజమానిగా స్వీకరించిన ప్రతి జీవి కూడా ఒక లాంటి నిశ్చింతను అనుభవిస్తూ వుంటుంది. జీవి తన యజమాని తనను కాపాడుతున్నారని నిబ్బరంగా వుండగల్గుతోంది. యజమానికి, యజమాని యొక్క ప్రేమకి, యజమాని యొక్క పని తీరుకి కూడా సాక్షిగా వుంటున్న జీవిలో ఖాళీ అన్నది క్రమేణా ఏర్పడుతుంది అనగా జీవి యొక్క సొంత స్పందన అలజడి ఆగిపోయి జీవి అంతఃకరణ క్రమేణా ఖాళీగా అయిపోతూ హృదయం నిర్మలంగా వుంటుంది.

ఏర్పడుతున్న ఖాళీని నిలుపుకోగల్గితే ఆ ఖాళీ ద్వారా జరగాల్సిన ప్రయోజనము ఏమిటో అది జరిగి ఏర్పడిన ఖాళీ సద్వినియోగపర్చ బడుతుంది. అయితే ఇక్కడ జీవికి ఒక ప్రమాదం పొంచి వుంది అదేమిటంటే జీవి తనకు ఏర్పడిన నిశ్చింతలో క్రమేణా స్తబ్ధత అయిపోయి దానినే నిజ విశ్రాంతిగా భావించవచ్చు; తనకు కల్గుతున్న నిశ్చింతలో క్రమేణా నిర్లక్ష్య ధోరణిలోకి వెళ్ళవచ్చు; తనకు కల్గుతున్నసుఖాని పట్ల మమకారంలోకి, ప్రగతి పట్ల అహంకారంలోకి వెళ్ళవచ్చు; ఏర్పడుతున్న ఖాళీ అనే మొదటి మెట్టునే చేరుకోవాల్సిన గమ్యంగా భావించి ప్రగతిని ఆపుకుని కూర్చున్న కొమ్మనే నరుక్కోవచ్చు.

పైన విశదీకరించిన ప్రమాదం జీవికి పొంచి వున్నది అన్నది ఎంత నిజమో యజమాని దగ్గర ఆ ప్రమాదాన్ని తప్పించి ప్రమోదాన్ని

అందించే ఉపాయము వుంది అన్నది కూడా అంతే నిజము, ఆ ఉపాయము ఏమిటంటే జీవి తన Package కి రోజూ ప్రసాదాన్ని తినిపిస్తూ వుండాలి అప్పుడు జీవికి సరైన పోషకాహారము అంది ఆ ప్రమాదాన్ని తప్పించుకో గలదు. జీవి భగవంతుడుకి విన్నవించుకోవటాన్ని ప్రార్థన అంటే జీవి తన సొంత సముదాయానికి చేసుకొనే విన్నపాన్ని ప్రసాదం అనబడుతోంది. జీవి తన సమస్త సముదాయానికి(Package) ఏమని విన్నవించుకోవాలో అన్న విషయాన్ని కూడా యజమాని తెలియ చెపుతున్నారు కాబట్టి దానిని ప్రసాదం అనటం జరుగుతోంది. పొంచి వున్న ప్రమాదాన్ని గుర్తించి చెప్పటమే కాకుండా ఆ ప్రమాదం నుంచీ తప్పించుకునే ఉపాయాన్నీ కూడా విప్పి చెప్తున్న యజమానికి శిరస్సు వంచి నమస్కరించి వారు అనుగ్రహిస్తున్న ప్రసాదాన్ని స్వీకరిద్దాం!

<u>ప్రసాదము :</u> జీవి తన సమస్త సముదాయానికి (Package) కి చేసుకోవాల్సిన విన్నపము! ఆ విన్నపం ఏమిటంటే :

★ భగవంతుడి నుంచీ విడివడిన నేను కూడా భగవంతుడినే! అయితే నాకు కొన్ని Temptations (భ్రమలు) వున్నాయి అవి తొలిగిపోవాలి అప్పుడే నేను పూర్తి స్థాయిలో భగవత్ తత్వాన్ని ఆనందిస్తాను. నా భ్రమలు తొలగిపోవటానికి నేను ఏ Temptations లేని మూలాన్ని నా యజమానిగా కలిగి వుండాలి. యజమాని చేతిలో మలచబడటానికి సిద్ధమై వుండాలి. యజమాని ప్రభావాన్ని నాపై ఒప్పుకోవాలి.

★ యజమానికి నాకేమి కావాలో తెలుసు కాబట్టే వారు దానిని సకాలంలో సరైన పద్ధతిలో అందచేస్తున్నారు కాబట్టి యజమాని నాకు చేస్తున్న మేలుకు నేను అడ్డం వెళ్ళకూడదు.

★ యజమానే నన్ను ప్రేమిస్తున్నారు ఆ ప్రేమ నాలో నిండి ప్రతి ఫలిస్తే ఆ ఫలించిన ప్రేమ తిరిగి యజమానికి సమర్పించబడుతుంది కాబట్టి నేను యజమాని ప్రేమను గమనించి గుర్తించి దానికి సాక్షిగా వుండి వారి భోగం వారికి సమర్పించబడేలా వుండాలి.

★ నాకు ఏది జరిగినా యజమాని ద్వారానే జరగబడుతుందో కాబట్టి జరుగుతున్న మంచి చెడులను కాక యజమానిని వారి ఆజ్ఞలనే గుర్తుంచు కోవాలి.

★ నేను నేనుగా వుండాలి అలాగే యజమాని చిత్త ప్రకారం వుండాలి.

పైన పేర్కొన్న 5 Points జీవి తనకి తను చెప్పుకున్న తర్వాత అంటే ప్రసాదం స్వీకరించాక బాబాకి ఈ విధంగా విన్నపం చేసుకోవాలి :

"తండ్రీ, నీ ప్రసాదాన్ని స్వీకరించటం వరకు మాత్రమే నేను చేయగలను అది నా ఒంట బట్టి నీ చిత్త ప్రకారం నిలవగలిగేలా చేస్తున్నది నువ్వేనని నాకు సదా గుర్తుండేలా చూడు దేవా!" ఇలా ప్రతి రోజూ బాబా ప్రసాదాన్ని స్వీకరించి బాబాకి విన్నపం చేసుకుని ఆ రోజుని ప్రారంభిస్తే జీవి ఏ ప్రమాదానికి గురికాదు.

పైన రుచి చూసిన ప్రసాదంలోకి 5 Points జీవి తెలిసినట్లుగానూ వుంటాయి తెలియనట్లూ వుంటాయి ఒక పట్టాన అర్థం కాకపోవచ్చు. కానీ ఆ విషయాలను రోజు రోజు గుర్తుచేసుకుంటూ వున్నప్పుడు జీవికి బోధపడతాయి, అనుభవంలోకి, పదే పదే వాడుకలోకి వస్తాయి. ఈ విషయాలను అచ్చుగుద్దినట్లు అలానే రోజూ గుర్తుచేసుకోవాలా అనే